శూన్యంలో కొనల్లేని,మధ్యలేని,దారాన్ని ముడివేస్తున్నాను.
కిటికీల్లో, తలుపులో,కౌగిలి తలపులలో బ్రతుకుతూన్నాను.
క్షణాలలో, అరక్షణాలలో
ఈశ్వరుడా, అర్ధనారీశ్వరుడా
సజనా, ఎక్కడ నువ్వు ?
ఎవరు నువ్వు, తెలిసీ, తెలియక అడుగుతూన్నా.
కోపం కిళ్ళీ వేసికొన్న కాళికవా ?
వజ్రాలు పొదిగిన అంచులకు విషం పూసిన కత్తి పదును కోసిన రక్తపు బాధా హిమ కిరణమవ ?
కుంకుమ పూల సుగంధపు తుఫానువ ?
గంగ ఒడ్డువా ?
కాషాయరంగు పతాకానివా ?
సాయంసంధ్యలో వారిధి కడుపుతో లోతైన నవ్వువా ?
వానలో తడిసిపోతున్న యమున వెన్నెలవా ?
తలుపు తట్టిన వానగాలికి తడిసిపోయిన బాటసారివ ?
రెప్పల్లేని కళ్ళవా ? దేహాల్లేని ప్రేమవా ? దీపాల్లేని వెలుగువా ?
ఆశ్రమంలో పెంచి పెద్దచేసిన జింక పిల్ల పెళ్ళివా?
వెలుగుమంచు కురుస్తూన్న కాశీలో తడిసి పోయిన విద్యుత్కాంతివా ?
వానలో మునిగిపోయిన లక్నోలో వేడి పొగగాలి ఆవిరి నిండిన టీ కప్పువా ?
కలకత్తాలో కన్నీళ్ళతో కొన్న మరమేకుల తెరచాపల వంతెనపై చౌకా చేతిగుండీ తళతళ దీనాలాపనవా ?
ఈదేశానికి విదేశాన్నుంచొచ్చిన ఖరీదైన కారు అద్దంలో తన రూపం తానే చూచుకొంటూ తనను తాను అడుక్కుంటూన్న నిర్భాగ్యావతార మూర్తివా ?
ఎవర్నువ్వు, దేవుడివా, గుడివా, దుఃఖమవ ?

—వేగుంట మోహనప్రసాద్





# అవసర పరిస్థితి

రత్నామహీధర్

పైన అవసరపరిస్థితి అన్నానని పాఠక మహాశయులు ఈ పేజీ వదిలేసి చదువుదామనుకుంటున్నారు కదూ ? నాకు మాత్రం తెలీదండీ ! ఈ అవసరపరిస్థితి గురించి. మన దేశావసరాల గురించి మన నాయకుల దగ్గరనుంచి పిల్లలవరకూ, ప్రజలకు బోధిస్తూనే ఉన్నారని. పెద్ద దిన పత్రికల దగ్గరనుంచి. చిన్న కనీ కనిపించని పత్రికల దాకా (పాపం క్షమించుగాక) రాసి పారేస్తున్నారనీ. మీకూ తెలుసు. "మ్మరయితే అవసరపరిస్థితి" అని ఎందుకన్నావ్ అంటారా? అక్కడే ఉంది సార్ కీలకమంతాను.

ఈమధ్య ఏదో సందర్భంలో పూజ చెయ్యాల్సొచ్చింది(దేముడికేలెండి). పరాగ్గా పువ్వులు వేస్తున్నాను. పురోహితులవారు మంత్రాలు ఝామ్మని చదివేస్తున్నారు. ఇంతలో ఒకచోట'అవసరార్ధం అక్షతాం సమర్పయామి' అన్నారు. నేను ఆశ్చర్యపడ్డాను. అంటే ఈ అవసరమన్నది దేముడికూడా ఉందన్న మాట. మా అమ్మ గంధం తియ్యటం మర్చిపోయిందట. సరిగ్గా పూజ మధ్యలో గంధం కావాల్సొచ్చిందట. అందేత అవసరమయిన ఆ వస్తువు లేనప్పుడు దానికి బదులు అక్షింతలు వెయ్యొచ్చని నాకప్పుడు తెలిసింది. ఆహా, ఏమి ఈవింత ! ఈ



"అవసరం" అన్న మాటకు ఎన్ని అర్ధాలున్నాయో కదా అని ఆశ్చర్యపడిపోయాను.

లేచేసరికి మా ఎక్కింటి పిన్నిగారు సాక్షిత్తూ తాయారమ్మగారు విచ్చేస్తున్నారు. తిన్నగా వంటింటి దగ్గరకెళ్ళి అమ్మతో "వదినా, చాలా అవసరంగా వుంది. ఒక్క అయిదురూపాయలున్నాయా ? (ఉన్నాయా అని అడిగితే యిస్తావా అని అర్ధం). సాయంత్రాని కిచ్చేస్తా" అనటం వినిపిం

చింది. అమ్మ ఎంచక్కా యిచ్చేసి ఆవిడను పంపేశాక నేను వెళ్ళి "అపునుగానీ అమ్మా! అవసరం అని ఆవిడ అనగానే అలా రూపాయ లిచ్చేయడమేనేమిటి ? ఎందుకో, ఎప్పుడో, ఏమిటా అవసరమో కనుక్కోఖర్లే ?" అన్నాను.

"బాగుంది. అవన్నీ మనకెందుకు ? అవసరం అని ఊరికే అంటుందేమిటి ? ఆ ప్రశ్నలన్నీ మన కెందుకూ ? ఇస్తే యివ్వాలి లేకపోతే లేదుగానీ" అని మెల్లగా నన్నే చీవాట్లేసింది అమ్మ. ఆహా, ఏమి మన తెలుగు భాష గొప్పతనం. ఒకచోట అవసరం అంటే లేనిపస్తువు ఉన్నట్టు. ఇంకోచోట అదే మాటకు అప్పుకావాలి అని అర్థం అని మెచ్చుకుని ఆనందిస్తూంటే మా బాబాయి వచ్చి "ఏమే అమ్మాయ్ ఈ మధ్య నీ మిత్రవరేణ్యుడు కనపడ్డాడా" అన్నారు.

చచ్చాను. ఈ ప్రశ్నకు నేనే ముఖం పెట్టుకుని జవాబివ్వను ? అయినా ఇందులో నా తప్పేముందో కథంతా విని మీరే చెప్పండి.

వెనకటి రోజుల్లో అంటే సుమారు ఒక సంవత్సరం క్రితం నాకో మిత్రుడుండేవాడు. అతనెంత మంచివాడంటే అంత మంచివాడు. నాకు పుస్తకాలూ అవీ లైబ్రరీ నుంచి తెచ్చివ్వటం మొదలగు చిన్న చిన్న పనుల్లో సహాయం చేసేవాడు. రోజూ వచ్చి ఎంచక్కా కబుర్లు చెప్పేవాడు. మరి అలాటి వాడు మంచివాడు కాడంటారా ? నేనే అలాటి మంచితనాన్ని వెంటేసుకొని ఒక రోజు నన్ను.మా బాబాయిని వాళ్ళ (అతని) తమ్ముడి పరీక్షఫీజు కట్టాలనీ, చాలా "అవసరమనీ" కొంత మొత్తం అడిగాడు. నా సలహామీద అతనికి డబ్బు యివ్వబడింది. అతన్ని మంచివాడుగారు అని అన్నా ఫరవాలేదు అనుకున్న నేను చివరకి అవసరంగారు అని పిలవాల్సొచ్చింది. (ఉపాఖ్యానం) ఇంతలో ఆ మిత్రవరేణ్యుని సొంత ఊరు నేను వెళ్ళాను. అబ్బ ఏం మర్యాద! అతని తమ్ముడైతే నానుంచే తన చదువు సాగుతోందని ఎంతో యిదయాడు.



## ప్రస్తుత కథ

ఈవిధంగా నా మిత్రుడు అవసరంగా ఉందని, అవసరపరిస్థితిలో ఉన్నానని కని పిస్తూ డబ్బు తీసుకొంటూ ఉండేవాడు. అలా కనిపించి, కనిపించి ఒక శుభోదయాన కని పించటం మానేశాడు. సరే దానికి తగ్గట్టు వాళ్ళవూరు మళ్ళీ నేను వెళ్ళేసరికి నేనెవరో తెలియనట్టే ప్రవర్తించారు అవసరం గారి తమ్ముళ్ళూ చెల్లెళ్ళూ. ఇంత కథకు కారణమైన మా బాబాయి ప్రశ్నకు నేనేమని జవాబు చెప్పాలో మీరే చెప్పండి ?

మా యింటికి అధమం వెంట్రుకలాషాయలు అవసరం అంటూ లేని గొప్పలకు

జ్యోతి

పోయి. ఫాల్స్ ప్రెస్టిజ్ వల్ల నాశనమయిన అప్పారావుగార్ని చూస్తే కడుపు తరుక్కుపోతుంది.

"కనీసం ప్రజల అవసరాలేనా తీర్చలేని ప్రభుత్వం ఏం ప్రభుత్వమండీ" అంటాడు ఒక రాజకీయ పక్షపాతి. ఈవిధంగా అవసరం యింతై అంతై ప్రజల దగ్గరనుంచి ప్రభుత్వందాకా పాకి చివరకు దేముడి దగ్గరకూడా వచ్చేసింది. తెల్లవారి లేచింది మొదలు అవసరాల్లో అన్న గోల భరించలేక జ్యోతి పుస్తకం తెరిచాను. ఆఖరి పేజీలో కథలేకాదు స్కిట్సుకూడా మన పత్రికకి అవసరం అంటూ తుదిమాట రాసేశారు.

ఏం చేస్తాం రాయక తప్పలేదు. ఇది నా అవసరం. చదవటం మీ అవసరం. ఏం చేస్తాం !

